# ప్రపంచ బ్యాంకు

| | |
|---|---|
| | న్యూఢిల్లీలో సంప్రదించండి : సుదీప్ మజుందార్ - 98100-52117<br>ఇమెయిల్:: *smozumder@worldbank.org* |

## హైదరాబాద్ రాక సందర్భంగా ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు పాల్ డి. వోల్ఫోవిట్జ్ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 17, 2005– ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు పాల్ వోల్ఫోవిట్జ్ ఈ సాయంత్రం భారతదేశానికి వచ్చారు. బ్యాంకు అధ్యక్షుడిగా భారత దేశంలో ఆయన తొలి అధికార పర్యటన ఇది.

ఆయన ఒక రోజు పాటు హైదరాబాద్ వెలుపల గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, కమ్యూనిటీ బృందాలను కలుసుకుంటారు. ఆ తర్వాత ఆయన న్యూఢిల్లీకి చేరుకుని ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి, ఇతర అధికారులతో చర్చలు జరుపుతారు. రాష్ట్రపతిని కూడా ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకుంటారు.

భారత దేశానికి చేరుకున్న సందర్భంగా వోల్ఫోవిట్జ్ ఇలా అన్నారు. "భారత దేశం అతి వేగంగా అంతర్జాతీయ ప్రాధాన్యత గల దేశంగా అవతరిస్తున్నది. ప్రపంచమంతటా వినూత్నమైన, ఉత్తేజకరమైన మార్గాలలో దాని పదముద్రలను మనం గమనిస్తున్నాం. ఒక ప్రజాస్వామిక వాతావరణంలో మీరు అమలు చేస్తున్న అభివృద్ధి, సంస్కరణల నమూనా నుంచి నేర్చుకునేందుకు నేను ఇక్కడికి వచ్చాను"

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పరిశ్రమలు, వాణిజ్య రంగాలలో అద్భుతమైన ఫలితాలు సాధించడం అధికమవుతున్నప్పటికీ ప్రపంచంలోని పేద ప్రజల్లో నాలుగోవంతు ఇంకా భారత దేశంలో నివసిస్తున్నారని ఆయన అన్నారు.

"భారత దేశం తన అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ప్రపంచ బ్యాంకు ఎంత మేరకు మద్దతు నీయగలదో ప్రభుత్వంతో చర్చించాలని నేను భావిస్తున్నాను," అని వోల్ఫోవిట్జ్ అన్నారు. "భారత దేశంలో మెజారిటీ ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. ఈ ప్రభుత్వం

గ్రామీణ మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత నీయడం సరైనదని నాకు తెలుసు.  గ్రామీణ ప్రాంతాల్లో సేవలకు మెరుగైన అందుబాటు అవసరమైన లక్షలాది మంది ప్రజలను చేరుకునేందుకు మీరు చేసే ప్రయత్నాలకు సహాయపడాలని ప్రపంచ బ్యాంకు కృతనిశ్చయంతో ఉన్నది."

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కార్యక్రమాలను నిజంగా ఆచరిస్తున్న మహిళలను తాను కలుసుకోవాలనుకుంటున్నానని వోల్ఫోవిట్జ్ అన్నారు. ఈ మహిళలు చిన్న చిన్న అవకాశాలను చేపట్టి వారికి, వారి కుటుంబాలకు నాటకీయమైన మెరుగుదలలుగా మార్చుకున్నారని ఆయన అన్నారు.

"బాలికల విద్య, గ్రామీణ జీవనపరిస్థితులలో మెరుగుదలలు జరిగాయని నేను విన్నాను. అభివృద్ధి బాటలో నిజమైన ఫలితాలను సాధిస్తూ, తమ దైనందిన జీవితాల నాణ్యతలో నిజమైన మార్పులు సాధిస్తున్న వీరిని కలుసుకునేందుకు నేను ఆతురతతో ఉన్నాను,"  అని ఆయన అన్నారు.

భారత దేశంలో ప్రపంచ బ్యాంకు కార్యకలాపాలకోసం సందర్శించండి:
http://www.worldbank.org.in

తెలుగులో ప్రపంచ బ్యాంకు వెబ్‌సైట్‌ను సందర్శించండి:
http://www.prapanchabank.org

************************